క్లుప్తంగా

నేడు 'మల్లికార్జునీయం' పుస్తకావిష్కరణ సభ

కడప కల్చరల్ : లలిత కళానికేతన్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మల్లికార్జునీయం పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నారు. సంస్థ అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అభినందన సంచికగా దీనిని ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, సభాధ్యక్షులుగా శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ వీసీ ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొంటారు. విశిష్ట అతిథులుగా మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి, వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, ఆత్మీయ అతిథులుగా రిజిస్ట్రార్ వైపీ వెంకట సుబ్బయ్య, డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్, ఫైనార్ట్స్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య అభినందన సంచికను సమీక్షించనున్నారు.

అన్నమయ్య సర్కిల్‌లో ధర్నా

కడప ఎడ్యుకేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన సీపీఎస్ రద్దును మరిచి జీపీఎస్ తీసుకు వస్తామని ప్రకటించడం ఉద్యోగులను మోసం చేయడమేనని ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణా కమిటి చైర్మన్ వెంకట జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సీపీఎస్ ఉద్యోగులు జీపీఎస్‌కు వ్యతిరేకంగా శనివారం కడపలోని అన్నమయ్య సర్కిల్‌లో ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాష, ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి గంగాధర్, ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీపీఎస్ సంఘ బాధ్యులు బాబు, వెంకటేశ్వర్లు శ్రీనివాసులు, రమేషన్, ఏపీ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు బాలకృష్ణుడు, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సంఘంలో జిల్లా వాసులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభలు శనివారం విజయవాడలో జరిగాయి. ఈ మహాసభలకు సీఐటీయూ అగ్ర నేతలు గఫూర్ , కామ్రేడ్ దేబశిష్ బసు చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లాకు చెందిన ఏపీజీబీలో పనిచేస్తున్న వేణుగోపాల్‌ను బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, జనరల్ సెక్రటరీగా మహమ్మద్‌ను ఎంపిక చేయడంతోపాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బీజేపీ నేతల కరపత్రాల పంపిణీ



కరపత్రాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం రవీంద్ర నగర్, బాలాజీ నగర్‌లలో బీజేపీ నాయకులు శ్రీరంగ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తున్న మోదీని మరోమారు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హరి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ లక్ష్మీనారాయణరెడ్డి, కడప పార్లమెంట్ కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణయాదవ్, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకుల్ లాడ్జి వద్ద విస్తరణ పనులు మొదలు

కడప కార్పొరేషన్ : కడప నగరంలో రెండున్నర దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గోకుల్ లాడ్జి- అన్నమయ్య సర్కిల్ వరకూ రోడ్డు విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. శనివారం అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర ఆధ్వర్యంలో విస్తరణ పనులు మొదలు పెట్టారు. పనిలోపనిగా మొదట గోకుల్ లాడ్జిలోని గదులను తొలగించారు. వైఎస్ఆర్ హయాంలో కడప నగరంలో రోడ్ల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. కడప నగరంలో ఆర్ఎస్ రోడ్డు, క్రిష్టియన్ లేన్, రెండో గాంధీ బొమ్మ- మోచంపేట, ఎస్పీ బంగళా- మద్రాసు రోడ్డు, అప్సర-ఆర్టీసీ బస్టాండు వంటి ప్రధాన రహదారులన్నీ అప్పట్లోనే విస్తరణ అయ్యాయి. అయితే కోర్టు కేసుల వల్ల గోకుల్ లాడ్జి- క్రిష్టా సర్కిల్ వరకూ ఉన్న రోడ్డు విస్తరణ ఆగిపోయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పలుసార్లు విస్తరించే ప్రయత్నాలు జరిగినా ముందుకు సాగలేదు. ప్రస్తుతం ఇక్కడ నష్టపోతున్న బాధితులకు పరిహారం చెల్లించి, టీడీఆర్ బాండ్లు ఇచ్చి విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజా ప్రతినిధులు, నగరపాలక, రెవెన్యూ అధికారులు శ్రీకారం చుట్టడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు కంబాలకుంటలో గంగమ్మ తల్లి జాతర

పెనగలూరు: మండలంలోని సింగారెడ్డిపల్లి పంచాయతీ, కంబాలకుంట బీసీ కాలనీలో గంగమ్మతల్లి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మతల్లి ఆలయానికి ద్వితీయ సంవత్సరం వేడుకలలో భాగంగా ఈ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మహానేతా... నిను మరువలేము

- నగరంలో ఘనంగా వైఎస్సార్ జయంతి ఉత్సవాలు
- సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కడప కార్పొరేషన్: దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాలు శనివారం కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక హెడ్‌పోస్టాఫీసు ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను తు.చ తప్పకుండా అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన అంశాలే గాక చెప్పని పథకాలను కూడా ప్రవేశపెట్టి ప్రజల హృదయాలను చూరగొన్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో మందికి ఆయన ప్రాణదాత అయ్యాయని కొనియాడారు. వైఎస్సార్ ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్, వేర్‌హౌస్ కార్పొరేషన్ చైర్మన్ కరిముల్లా, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య, పార్టీ నాయకులు జయచంద్రారెడ్డి, బంగారు నాగయ్య, సొహైల్, సీహెచ్ వినోద్, బండి ప్రసాద్, టీపీ వెంకట సుబ్బమ్మ, సునీత, బండి మరియలు, సుశీలమ్మ, జ్యోతి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..

కడప నగరంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు హాజరై కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకున్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణవేణి ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు పాకా సురేష్, షంషీర్, చల్లా రాజశేఖర్, సాయిదత్త, మునిశేఖర్‌రెడ్డి, సమరనాథరెడ్డి, సుబ్బారెడ్డి, జహీర్, పస్తం అంజి, ఉమామహేశ్వరి, సంధ్యారాణి పాల్గొన్నారు.

శంకరాపురంలో..

శంకరాపురంలో నమస్తే బోర్డు వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి 8వ డివిజన్ ఇన్‌చార్జి ఎ. బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జయచంద్రారెడ్డి, 7వ డివిజన్ ఇన్‌చార్జి గంగరాజు, రాజా ప్రతాప్, సూర్యనారాయణరావు, రామ్మోహన్‌రెడ్డి, కొండయ్య సింధు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్‌కు విరాళం



హెడ్ పోస్టాఫీసు వద్దనున్న వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్‌కు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ రూ.25 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పవర్ అల్తాఫ్, నగర అధ్యక్షుడు నరేంద్ర, ప్రధాన కార్యదర్శి చిట్టి పాల్గొన్నారు.

కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో..

కడప కార్పొరేషన్ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ ఉద్యోగులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తమకు వైఎస్సార్ 010 పద్దు కింద జీతాలు ఇవ్వడం వల్లే తమ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ హిదాయతుల్లా, ఆర్ఐ విశ్వనాథరెడ్డి, సూపరింటెండెంట్ జి. శివకుమార్, మున్నా పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్ఆర్

కడప అగ్రికల్చర్ : వైఎస్ఆర్ రైతు బాంధవుడని కృషి విజ్ఞానకేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్ర కోర్డినేటర్ మురళీకృష్ణ అన్నారు. శనివారం కడప నగర శివార్లలోని కేవీకేలో వైఎస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్ఆర్ అందించిన సేవలకు గుర్తుగా జులై 8వ తేదీన రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనస్థానం ప్రధాన శాస్త్రవేత్త సునీల్‌కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, ప్రశాంతి, మహేష్‌బాబు, సాయి మహేశ్వరి, మానస, ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు రామలక్ష్మిదేవి, ప్రత్యూష పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో..

రైతు బాంధవుడు వైఎస్ అని కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య అన్నారు. వైఎస్ జయంతిని పురస్కరించుకుని శనివారం కడప మార్కెట్ యార్డులో కేక్ కట్ చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మహిళా అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, నాయకులు పల్లెకొండు సంతప్, గోపాలకృష్ణ, రామకృష్ణ, కృష్ణారెడ్డి, బుజ్జి, నాగేంద్ర, అతహీవుల్ల, సునీల్‌కుమార్, సుశీలమ్మ, రామలక్ష్మి, జయశ్రీ, అమ్ములు, చైతన్య, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని సంధ్యా సర్కిల్‌లో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జాషువా, ఏ1 నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, షఫీవుల్లా, నారాయణమ్మ, రామలక్ష్మి పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని బెల్లంమండీ వీధి ఉర్దూ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జేకే యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం నగర కార్యదర్శి గోరు గోల్డ్, జేకే యూత్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ప్రధానోపాధ్యాయుడు అహ్మద్‌బాషా, అరీఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతమ్‌రెడ్డి శనివారం వైఎస్ జయంతి పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు మధురెడ్డి, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

జెడ్పీలో ఘనంగా వైఎస్ జయంతి

కడప సెవెన్‌రోడ్స్ : వైఎస్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా పరిషత్‌లో చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పీ చైర్మన్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాష, మేయర్ సురేష్‌బాబులు తొలుత వైఎస్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, ఏపీ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు అఫ్జల్‌ఖాన్, కార్పొరేటర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

కడప కల్చరల్: వైఎస్ఆర్‌కు ఇంటాక్ జిల్లా చాప్టర్ ఘనంగా నివాళులర్పించింది. శనివారం ఇంటాక్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి, కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, పూర్వ కన్వీనర్ ఎలియాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, పోతుల వెంకట్రామిరెడ్డి, లయన్ గౌరీశంకర్, రాయలసీమ టూరిజం సంస్థ కార్యదర్శి కొండూరు జనార్దనరాజు తదితరులు వైఎస్ జయంతి సందర్భంగా కడప నగరం పాత కలెక్టరేట్ వద్దగల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- స్థానిక గ్రాండ్ ఇన్ హోటల్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, సంస్థ చీఫ్ ప్యాట్రన్ కె.చిన్నపరెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, శైలేంద్రనాథ్, రాయలసీమ టూరిజం సంస్థ కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు మాట్లాడారు.
- జిల్లాలో రిమ్స్, ట్రిపుల్ ఐటీ, వైవీయూ లాంటి విద్యా సంస్థలను నెలకొల్పిన విద్యా ప్రదాత డాక్టర్ వైఎస్సార్ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన కుల సచివులు ఆచార్య వైపీ వెంకట సుబ్బయ్య, ఆ కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డితో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండులో వైఎస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బస్టాండు ఆవరణలో ఏపీఎస్ ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, విద్యావేత్త ఎలియాస్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రానికి వైఎస్సార్ అందించిన సేవలు అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు రామలక్ష్మణ్, అల్లాబకష్, రెడ్డిబాష, బీవీఆర్ రెడ్డి, ఎస్‌కేఎం రెడ్డి, ఆనందరావు, నాగరాజు, కేసీ రెడ్డి, బీఎం రెడ్డి, ఇలియాస్, ధనయ్య, కొండయ్య, పీఎస్ ఖాన్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు



దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు



కడప సెవెన్‌రోడ్స్ : నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాష, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి



కడప కోటిరెడ్డిసర్కిల్ : కేక్ కట్ చేస్తున్న పోచంరెడ్డి సుబ్బారెడ్డి, ఎలియాస్‌రెడ్డి

విద్యాప్రదాత వైఎస్ఆర్



కడప ఎడ్యుకేషన్: బోటానికల్ గార్డెన్‌లో మొక్కలను నాటుతున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్

కడప ఎడ్యుకేషన్: డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి యోగివేమన విశ్వ విద్యాలయాన్ని స్థాపించిన మహనీయుడని, ఆయన ఆకాంక్షల మేరకు అభివృద్ధి దిశగా పయనిస్తోందని వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. శనివారం యోగివేమన విశ్వ విద్యాలయంలో వైఎస్ జయంతి వేడుకలను వైవీయూ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న వైఎస్ విగ్రహానికి ఉపకులపతి ఆచార్య చింతాసుధాకర్, కులసచివులు ఆచార్య వైపీ వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు రఘునాథరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఈశ్వరరెడ్డి, ఆచార్య మధుసూదన్‌రెడ్డి, ఎస్వీ సుబ్బారెడ్డిలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వైవీయూ బొటానికల్ గార్డెన్‌లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆచార్య చంద్రమతి శంకర్, ఆచార్య చంద్రశేఖర్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వైవీయు అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కడప వైఎస్ఆర్ సర్కిల్ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కడప అగ్రికల్చర్ : కేవీకేలో వైఎస్సార్ జయంతి సభలో మాట్లాడుతున్న డాక్టర్ వీరయ్య



కడప కల్చరల్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు



కడప అగ్రికల్చర్: మార్కెట్ యార్డులో కేకును కట్ చేస్తున్న బంగారు నాగయ్య, తదితరులు



కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఉద్యోగులు

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



శిక్షణ కార్యక్రమంలో సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి తదితరులు

కడప ఎడ్యుకేషన్: యువత అవకాశాలను అందిపుచ్చుకుని టెక్నాలజీ పరంగా ముందు వరసలో నిలవాలని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి సూచించారు. కడప నగరంలోని గురుటెక్ వారి ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబవరం ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాలను అందిస్తున్న గురుస్వామిని అభినందించారు. రిటైర్డ్ డిప్యూటీ ఈఓ నాగమునిరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యాశాఖ రీసోర్సు పర్సన్ గునిశెట్టి శ్రీనివాసులు, రెహమాన్‌లు మాట్లాడుతూ గ్లోబల్ విలేజ్ అనే ప్రపంచంలో మీరు ముందుండాలన్నారు. సాయి రాజేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ డీన్ సుబ్బారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ దుర్గాప్రసాద్, గురుటెక్ డైరెక్టర్ గురుస్వామి, సీఈఓ చైతన్య, కోర్సు కో ఆర్డినేటర్లు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెవుల్లో పువ్వులు పెట్టుకుని నిరసన



నిరసన తెలియజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

కడప అర్బన్ : ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని శనివారం 6వ రోజున కడప జీజీహెచ్ (రిమ్స్) ఓపీ విభాగం ముందు చెవిలో పువ్వులు పెట్టుకుని గంటసేపు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ మాట్లాడుతూ పర్మినెంట్ చేసేంతవరకు ఆప్కాస్ ఉద్యోగులకు సమానపనికి, సమాన వేతనం అమలు చేయాలన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం కడప రిమ్స్‌లో పర్యటనకు వచ్చిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జీకి సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. వెంకటసుబ్బయ్య, పీవీ సుదర్శన్, కోశాధికారి ఎల్వి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్ భాస్కర్, బాలాజీ రావు, రిమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

'ఉపా' కేసులను రద్దు చేయాలి

రాయచోటి అర్బన్ : దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు, మేధావులపై అక్రమంగా బనాయించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కేసులన్నింటిని వెంటనే రద్దు చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి సి.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. రవిశంకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్లను శనివారం స్థానిక అంబేద్కర్ చిత్రపటం వద్ద ఆవిష్కరించారు.

కేఆర్ కండ్రికలో 'మన గ్రామం.. మన విశ్వవిద్యాలయం'

రైల్వేకోడూరు అర్బన్ : రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో దత్తత గ్రామం కేఆర్ కండ్రికలో శనివారం ఉద్యాన కళాశాల అధికారులు మన గ్రామం మన విశ్వవిద్యాలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పంటలసాగుపై రైతులకు సూచనలు ఇచ్చారు. అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ విశ్వేశ్వర రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని తెలిపారు.

దర్గా అభివృద్ధికి సహకరించండి

సిద్దవటం : మండలంలోని నేకనాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా షాహి ఖాద్రి దర్గా అభివృద్ధికి సహకరించాలని దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ దస్తగిరి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్ సదుపాయం లేవని దాతలు, ప్రజాప్రతినిధులు స్పందించి దర్గా అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

ఘనంగా దర్గాస్వామి జయంతి ఉత్సవాలు

రామాపురం : మండలంలోని నీలకంట్రావుపేట పంచాయతీ దర్బార్ సాయి నగర్‌లో శనివారం సద్గురు దర్గా స్వామి 93వ జయంతి ఉత్సవాలు సద్గురు దర్గా మాతాజీ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.

డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

రామాపురం : బడికి వెళ్లకుండా ఇంటి వద్ద గల 0 –18 సంవత్సరాలు వయస్సు గల పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని అన్నమయ్య జిల్లా ఆర్డీఓ రంగస్వామి సూచించారు. మండలంలోని గోపగుడిపల్లె పంచాయతీ గ్రామ సచివాయంలో శనివారం వలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రాప్ అవుట్ పిల్లలు మండల వ్యాప్తంగా 1,160 మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుస్మిత, ఎంపీడీఓ హైదర్ వలి, ఎంఈఓ రామకృష్ణుడు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆషాఢమాసం మూడవ శనివారం సందర్భంగా వేకువజాము నుంచే స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ పూజారి పెంచలయ్యస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చింతకుంట గ్రామానికి మహర్దశ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు : చింత కుంట గ్రామానికి మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో శనివారం రూ.2.5 కోట్లతో నూతన నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.28.8 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని మార్చి నెలాఖరుకు పూర్తి చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందిస్తారన్నారు. రైతులకు సలహాలు, సూచనలు ఆర్‌బీకే సిబ్బంది ఇస్తారని పేర్కొన్నారు. రైతులందరూ ఆర్‌బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చింతకుంట గ్రామంలో త్వరలోనే రూ.1.20 లక్షలతో షాదీఖానా నిర్మాణ పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ నరసింహారెడ్డి, డీఈ కంబగిరి, ఏఈ రజియ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సురేష్ బాబు, రోషిణి, ఇన్‌చార్జి సర్పంచ్ కోగటం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల సిమెంట్ విరాళం



ఆలయ నిర్మాణానికి లారీ లోడ్ సిమెంట్ ఇస్తున్న వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు : మండలంలోని వెంకటరెడ్డిపల్లె అరుంధతి వాడ గ్రామంలో అమ్మవారి ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి రూ.2లక్షల విలువ చేసే సిమెంటును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిక్రిష్ణారెడ్డి, యానాదిరెడ్డి, నారాయణరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, దమ్ము రఘు పాల్గొన్నారు.

200 మామిడి చెట్లు నరికివేత

రామాపురం : మండలంలోని కల్పనాయునిచెరువు పంచాయతీ అగ్రహారానికి చెందిన కె.రెడ్డెయ్య అనే రైతు 6 ఎకరాల్లో సాగు చేసిన 200 మామిడిచెట్లను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి నరికి వేసినట్లు బాధితుడు తెలిపారు. మరో మూడేళ్లలో కాపు వచ్చే సమయానికి గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరాడు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
APE AUTO DXL BS VI
2022 MODEL AP39 UG 0024
Cell : 73581 52813
D. No. W-14-245, 1st Floor, IVR Towers, Beside Sai Baba School, ITI Circle, KADAPA.

పబ్లిక్ నోటీసు

దేవగుడి శేషారెడ్డి కుమారుడు అయిన దేవగుడి భువనేశ్వర్‌రెడ్డి, Door No : 1/739 (మేడ మీద), ద్వారకా నగర్, కడప నగరం, అయిన నేను ఒరిజినల్ రిజిస్టర్డు విక్రయ దస్తావేజు No: 7-1-63/2011, తేది 22-09-2011న రిజిస్టరు కాబడినటు వంటి డాక్యుమెంటును పోగొట్టుకోవడం జరిగినది. కడప సిటీ టూరిజం బ్రాంచ్ (హరిత హోటల్ కాంప్లెక్స్) పంజాబ్ నేషనల్ బ్యాంకు నందు క్రింద కనపరచిన షెడ్యూలు ఆస్తికి సంభందించి సమానమైన తనఖా (E.M) సృష్టించాలని భావిస్తున్నందున, ఎవరికయినా క్రింద కనపరచిన షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి అధికారము కాని ఆస్తి కాని అభ్యంతరం కాని కలిగి ఉన్న ఎడల ఈ నోటీసు జారి చేసిన 7 రోజుల లోపల వారి యొక్క అభ్యంతరాలు బ్యాంకు వారికి తెలుపుకోవచ్చును.

షెడ్యూలు

కడప జిల్లా కడప అర్బన్ సబ్ డిస్ట్రిక్, కడప మునిసిపల్ ఏరియా, 12 వార్డు, ద్వారకా నగర్, నాగరాజు గ్రామ పొలాలలోని ప్లాట్ నెంబరు. 56, Ac. 0-05 1/2 సెంట్లు లేదా 0.022 హెక్టార్ల స్థలం మరియు దానిలో ఉన్న ఇల్లు డోర్ నెం. 1/739 సర్వే నెం.73లో సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం 55 సైట్‌లో ఇతరుల ఇల్లు, పశ్చిమం: ప్లాట్ నెం. 57 లోని ఇతర ఇల్లు 58 సైట్లు, ఉత్తరం: జి. ఉషారాణి స్థలం మరియు ఇల్లు, దక్షిణం: రోడ్డు.

దేవగుడి భువనేశ్వర్ రెడ్డి, కాంటాక్ట్ నెం. 70135 85579.

ఇట్లు : ఎ. రవీంద్రనాథ్, అడ్వకేట్, కడప.